క్లుప్తంగా

కిలివేటి నామినేషన్ దాఖలు



నామినేషన్ పత్రాలను చంద్రమునికి అందజేస్తున్న కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట అసెంబ్లీ స్థానానికి సోమవారం ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి ఆర్.చంద్రముని ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో వైఎస్సార్‌ సీపీ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య మరో సెట్ నామినేషన్, ఆయన సతీమణి కిలివేటి సుభాషిణి మరో సెట్ నామినేషన్ ఎన్నికల అధికారికి అందజేశారని పేర్కొన్నారు. లిబరేషన్ కాంగ్రెస్ అభ్యర్థిగా కందాటి రజనీకాంత్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా తొప్పాని రమణయ్య, ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిడిగుంట అరుణ నామినేషన్ వేశారని ప్రకటనలో తెలిపారు.



నామినేషన్ వేస్తున్న స్వతంత్ర అభ్యర్థి కామాక్షి

గూడూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో కిరణ్‌కుమార్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా చిట్టమూరు మండలం కోగిలికి కమతం కామాక్షి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి చిల్లకూరుకు చెందిన సి. వేమయ్య, పిరమడ్ పార్టీ అభ్యర్థి అశోక్‌నగర్‌కు చెందిన దూర్తాటి పోలమ్మ, టీడీపీ తరఫున గూడూరుకు చెందిన పాశం సునీల్‌కుమార్, గోను సంధ్యారాణి, పాశం జశ్వంత్‌కుమార్, పాశం సురేష్‌కుమార్ నామినేషన్లు వేశారు.

సూళ్లూరుపేటలో ఐదు నామినేషన్లు

కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

వెంకటగిరి రూరల్: కాంగ్రెస్ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పంటా శ్రీనివాసులు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం ఆయన ఆర్వో కార్యాలయానికి చేరుకుని ఆర్వో ధ్యానచంద్రకు నామినేషన్ పత్రాలు సమర్పించారు.

కండక్టర్ మృతి బాధాకరం

నాయుడుపేట టౌన్: రోడ్డు ప్రమాదంలో జువ్వలపాళెంకు చెందిన ఆర్టీసీ కండక్టర్ కుమారి మృతిచెందడం బాధాకరమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సంతాపం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం జువ్వలపాళెం గ్రామానికి ఆయన సోమవారం వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష

- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి, గురుమూర్తి
- బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి గురుమూర్తి

వెంకటగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీకి శ్రీరామ రక్ష అని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం ఎంపీ అభ్యర్థి గురుమూర్తితో కలిసి వెంకటగిరి రూరల్ మండలం పారవోలు, కొత్తూరు, సిద్ధవరం, బాలసముద్రం, చింతగుంట, విశ్వనాథపురం, గుండ్లసముద్రం, కలపాడు గ్రామాల్లో ప్రచారం చేశారు. వారికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. శాలువాలు, గజమాలలతో సత్కరించారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మేలు చేయాలనే ప్రతినిత్యం ఆరాటపడుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే అనేక పథకాలు అమలు చేసినట్టు గుర్తు చేశారు. ప్రస్తుతం వెంకటగిరి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పదేళ్లుగా వెంకటగిరి ఎమ్మెల్యేగా ఉన్నారని, ఆయన చెప్పుకోదగిన అభివృద్ధి పని ఒక్కటైనా చేశారా అని నిలదీశారు. మళ్లీ మాయమాటలు చెప్పేందుకు మీ ముందుకు వస్తున్నారని, ఏమిచేశారో చెప్పాలని నిలదీయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీలో గెలిచి టీడీపీలోకి వెళ్లిన ఆనం రామనారాయణరెడ్డి వెంకటగిరిలో అభివృద్ధిని అడ్డుకున్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పరిశీలకులు ఎమ్మార్సీరెడ్డి, నియోజవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, సర్వజ్ఞకుమార యాచేంద్ర, కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ నేత బొలిగర్ల మస్తాన్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తంబిరెడ్డి శివారెడ్డి, సదారెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, జేసీఎస్ ఇన్‌చార్జి ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ తుమ్మూర్ మస్తాన్, అమ్ములు, చెంచుప్రసాద్, ఎంపీటీసీ పుల్లూరు శ్రీదేవి, నాయకులు ఆవుల గిరియాదవ్, సిద్ధవరం కుమార్, రాజేంద్ర, శ్రీనివాసులురెడ్డి, రాజారెడ్డి, సాయిరాంరెడ్డి, మనోహర్, పంజాం ధనుంజయ పాల్గొన్నారు.

నేడు బాలాయపల్లిలో నేదురుమల్లి ప్రచారం

బాలాయపల్లి(సైదాపురం): వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మంగళవారం బాలాయపల్లి మండలంలో ప్రచారం చేపట్టనున్నారు. అక్కసముద్రం, వెంగమాంబపురం, పచ్చారుచేను, యాచవరం, కడగుంట, కొత్తపల్లి, బాలాయపల్లి, సుబ్రమణ్యం, మన్నూరుమిట్ట గ్రామాల్లో ప్రచారంతోపాటు రోడ్ షోలు నిర్వహిస్తారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

సీఎం జగనన్నతోనే సుపరిపాలన



దక్కిలి: కేబీపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



కలువాయి: ప్రచారం చేస్తున్న నాయకులు

దక్కిలి: సీఎం జగన్‌తోనే సుపరిపాలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వారు సోమవారం కేబీపల్లి పంచాయతీలో ప్రచారం చేశారు. ఎం.నారాయణరెడ్డి, వెంకటస్వామి, గోపాల్, వినోద్‌కుమార్, గోపాల్, కుమార్, వేణునాయుడు, రమేష్‌రెడ్డి, మాధవరావు, నాగభూషణరెడ్డి, శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీపీ రాజశేఖర్ పలుగోడు పంచాయతీ నాగులపాడులో ప్రచారం చేశారు. ఏ మల్లికార్జునరెడ్డి, దశరథరామిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఇంటింటి ప్రచారం

కలువాయి: స్థానిక జెడ్పీటీసీ అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఉయ్యాలపల్లిలో ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ ఎం వీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ పామర్తి చెంచమ్మ, షేక్ జిలానీ, గాలం కృష్ణయ్య, ఎన్.బాబునాయుడు, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



రాపూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందాం

రాపూరు: జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందామని వైఎస్సార్‌సీపీ తిరుపతి పార్లమెంటరీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బాషా పిలుపునిచ్చారు. ఆయన సోమవారం రాపూరులో ప్రచారం చేశారు. పిచ్చిరెడ్డి, రాఘవయ్య, మురళీమోహన్‌రెడ్డి, ఆరీఫా, రత్నాకర్‌రెడ్డి, చిన్నమస్తాన్, బాబు పాల్గొన్నారు.

25న నేదురుమల్లి నామినేషన్

రాపూరు: వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి 25న వెంకటగిరిలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇందులో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నాయకుడు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం రాపూరు సమీపంలోని మద్దెలమడుగు వద్ద ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నాయకులతో ఆత్మీయ సమావేశమయ్యారు.

ఘనంగా స్నపన తిరుమంజనం

రాపూరు: పెంచలకోనలో పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా సోమవారం స్నపన తిరుమంజనాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీవారి కల్యాణ మండపంలో నిత్య హోమం, 10 గంటలకు స్వామి వారి నందన వనంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి పాలు, తేనె, చందనం, పసుపు, పెరుగు, కొబ్బరి నీటితో అభిషేకం చేశారు. రాత్రి స్వామి వారు ఉభయ నాంచారులతో కలిసి హంసవాహనపై విహరించి భక్తులను కటాక్షించారు.

పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయండి



మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్: వైఎస్సార్ సీపీ విజయానికి సైనికుల్లా పనిచేయాలని గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు. ఆయన సోమవారం సనత్ నగర్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఇటీవల రాజీనామా చేసిన వలంటీర్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దనే ఉంటూ చుట్టుపక్కల ఉన్న వారికి సేవ చేసేలా సీఎం జగనన్న వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారని తెలిపారు. వారిని టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ నోటికి వచ్చినట్టు మాట్లాడి అవమానించారని తెలిపారు. దీంతో మనస్తాపం చెంది రాజీనామా చేశారని తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని, భవిష్యత్‌లో అండగా ఉంటామని తెలిపారు. సమావేశంలో సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, జేసీఎస్ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్ బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, నాశిన నాగులు, మాజీ కౌన్సిలర్లు తాళ్లూరు శ్రీనివాసులు, బాలిబోయిన రమేష్, ఏసీఎం మాజీ చైర్మన్ బాబురెడ్డి, జనార్ధనరెడ్డి, రాఘవరెడ్డి, సుభాన్, మండ్ల రాజేష్‌కుమార్, పెంచల్‌రెడ్డి, ముప్పాళ్ల చంద్రమోహన్‌రెడ్డి, నరసయ్య, సురేష్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగనన్న



కోట: ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

కోట: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన సోమవారం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డితో కలిసి కోట పంచాయతీ శ్యాం సుందరపురం, శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీలో ప్రచారం చేశారు. సర్పంచ్ వెంకటరమణమ్మ, ఉప సర్పంచ్ గాది భాస్కర్, ఎంపీటీసీ మొబీన్ పాల్గొన్నారు.

కిక్కు ఎక్కించిన తెలుగుదేశం పార్టీ ర్యాలీ



బార్ వద్ద జెండాలతో టీడీపీ కార్యకర్తలు

గూడూరు రూరల్ : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్‌కుమార్ సోమవారం నామినేషన్ వేశారు. ఈ క్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఇందుకోసం చుట్టుపక్కల గ్రామాల నుంచి జనాలను వాహనాల్లో తరలించారు. డీజే శబ్దాలతో సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. పెద్ద పెద్దగా శబ్దాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ చేశారు. దీనికి అనుమతులు ఎవరు ఇచ్చారని గూడూరు డీఎస్పీ సూర్యనారయణరెడ్డి అడ్డుకున్నారు. వారు తమకు ఆర్వో అనుమతి ఇచ్చినట్లు పత్రాలు చూపడంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. నామినేషన్‌కు వచ్చిన కార్యకర్తలు సమీపంలోని మద్యం దుకాణాలు, బార్ల వద్ద మద్యం కొనుగోలు చేసేందుకు పోటీ పడ్డారు.

టీడీపీ నేతల వేధింపులతో వలంటీర్ల రాజీనామా



దక్కిలి: రాజీనామా పత్రాలను అందజేస్తున్న తీర్థంపాడు, శ్రీపురం వలంటీర్లు



తడ: ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

నిస్వార్థంగా సేవలు అందిస్తున్న తమపై టీడీపీ, జనసేన నేతలు లేనిపోని ఆరోపణలు చేయడం తగదని పలువురు వలంటీర్లు వాపోయారు. వారు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లకు అందజేశారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ప్రచారం చేస్తామన్నారు.

దక్కిలిలో 17 మంది..

దక్కిలి: మండలంలోని తీర్థంపాడు, శ్రీపురం సచివాలయం పరిధిలో పని చేస్తున్న 17 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. వారు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ అనురాధ, పంచాయతీ కార్యదర్శి మస్తాన్‌కు అందజేశారు.

నాయుడుపేటలో...

నాయుడుపేట టౌన్: మున్సిపాలిటీలోని బీఎంఆర్ నగర్ సచివాలయ పరిధిలో ఇద్దరు వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్ షాజహాన్‌కు అందజేశారు.

గూడూరులో 110 మంది..

గూడూరు రూరల్: గూడూరు మున్సిపాలిటీలోని పలు సచివాలయాలకు చెందిన 110 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు.

కోటలో 17 మంది..

కోట: మండలంలోని వంజివాక, అల్లంపాడు, తిన్నెలపూడికి చెందిన 17 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శంకరయ్యకు అందజేశారు.

తడలో 11 మంది ..

తడ: వేనాడు సచివాలయానికి చెందిన 11 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ అమోసుబాబుకు అందజేశారు.

లిటిల్ ఏంజిల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



శ్రీవర్షితను అభినందిస్తున్న కరస్పాండెంట్

గూడూరు రూరల్: మండలంలోని శారదానగర్‌లో ఉన్న లిటిల్ ఏంజిల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పదో తరగతిలో ప్రతిభ చూపినట్టు కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. 51 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులైనట్టు పేర్కొన్నారు. 35 మందికి పైగా 500 మార్కులు సాధించారని, 593 మార్కులతో శ్రీవర్షిత టాపర్‌గా నిలిచిందన్నారు. ఏ మిథున్ 589, శ్రీసాయి 587 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. అకడమిక్ డైరెక్టర్ సుదర్శన, హెచ్‌ఎం సురేష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.